


# నవభూమి హైదరాబాద్

05 సెప్టెంబర్,2025 శుక్రవారం|పేజీలు:3

www.epaper.navabhoomi.in


# ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నాం

- గ్రామ స్థాయి వరకు రెవెన్యూ సేవలు
- ఐదువేల మంది జీపీవోల నియామకం
- నేడు నియామక పత్రాలు అందజేయనున్న ముఖ్యమంత్రి
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి సెప్టెంబర్ 4:-** గ్రామస్థాయిలో రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని గ్రామపాలనాధికారుల ( జీపీవో) నియామకంతో నిలబెట్టుకున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. భూ సమస్యలపై తెలంగాణ ప్రజానీకానికి ముఖ్యంగా రైతాంగానికి మరింత మెరుగైన సేవలందించడానికి రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని ఇందులోభాగంగా రెవెన్యూ సేవలను గ్రామ స్థాయి వరకు అందించడానికి జీపీవో సేవలను ఒకటి రెండు రోజుల్లో అందుబాటులోకి తీసుకువస్తున్నామని వెల్లడించారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈనెల 5వ తేదీ సాయంత్రం 4 గంటలకు జీపీవోలకు హైటెక్స్‌లో నియామక పత్రాలను అందజేయనున్నట్లు తెలిపారు.

గురువారం నాడు సచివాలయంలో రెవెన్యూ అధికారులతో నిర్వహించిన సమీక్షలో మంత్రి మాట్లాడుతూ జీపీవోలుగా విధులు నిర్వహించడానికి ఆసక్తి చూపిన విఆర్వో, వి.ఆర్.ఎ లకు రెండు విడతల్లో నిర్వహించిన రాత పరీక్షల్లో 5,106 మంది ఎంపికయ్యారని తెలిపారు. వీరి రాకతో గ్రామస్థాయిలో ప్రజలకు రెవెన్యూ సేవలు మరింత బాగా అందుతాయన్నారు. ఆనాటి ప్రభుత్వ పెద్దలు చెబితే వినలేదన్న అక్కసుతో విఆర్వో , విఆర్ఏ వ్యవస్థను రద్దు చేశారని, ఈ చర్య వలన గ్రామీణ ప్రాంతాల్లో సామాన్యులకు రెవెన్యూ సేవలు దూరమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిఆలోచనకు అనుగుణంగా రెవెన్యూ సేవలు గ్రామ స్థాయి వరకు అందించాలనే లక్ష్యంతో గ్రామ



పరిపాలనాధికారులను నియమిస్తున్నామని ప్రకటించారు. చారిత్రాత్మకమైన భూభారతి చట్టం ద్వారా రాష్ట్రంలో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. రెవెన్యూ, సర్వే విభాగానికి మధ్య అవినాభావ సంబంధం ఉందని సర్వే విభాగం బలోపేతం తోనే రెవెన్యూ వ్యవస్థలో మెరుగైన సేవలు అందించగలుగుతామని దీనిని దృష్టిలో పెట్టుకొని సర్వేవిభాగాన్ని బలోపేతం చేస్తున్నామని గత పదేళ్ళలో సర్వే విభాగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందన్నారు. రిజిస్ట్రేషన్ సమయంలో సర్వే మ్యాప్ తప్పనిసరి చేసిన నేపథ్యంలో ఇందుకు అవసరమైన లైసెన్స్‌డ్ సర్వేయర్ల సేవలను కూడా వచ్చేనెల మొదటివారం నాటికి అందుబాటులోకి తీసుకురా బోతున్నామని ప్రకటించారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే మొదటి విడతలో 7వేల మందికి శిక్షణ ఇవ్వడం అర్హత పరీక్ష నిర్వహించడం పూర్తయ్యాయని లో 40 రోజుల పాటు నిర్వహిస్తున్న అప్రెంటిస్ శిక్షణ కూడా త్వరలో పూర్తిచేసుకోబోతున్నారని తెలిపారు. గత నెల 18వ తేదీ నుంచి రెండవ విడతలో మూడు వేల మందికి 21 జిల్లాల్లో శిక్షణ ప్రారంభించడం జరిగిందన్నారు.

# ఎస్ఎల్‌బీసీ పనులు ఆగడానికి వీల్లేదు: సీఎం

**హైదరాబాద్ - నవభూమి ప్రతినిధి-** ఎస్ఎల్‌బీసీ పనులు ఒక్క రోజు కూడా ఆలస్యం కావడానికి వీలు లేదని ఉన్నతాధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఎస్ఎల్‌బీసీ కేవలం నల్గొండ జిల్లాకే కాదు తెలంగాణకు అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. ఎలాంటి ఖర్చు లేకుండా నీళ్లు అందించడానికి ఎస్-ఎల్‌బీసితో అవకాశం ఉందన్నారు. గురువారం హైదరాబాద్‌లో ఎస్ఎల్‌బీసీ పనులపై ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. శ్రీశైలం నుంచి అక్కంపల్లి రిజర్వాయర్ వరకు ఉన్న సమస్యలపై తక్షణమే తనకు సమాచారం ఇవ్వాలని ఆదేశించారు.

ఒక్క సమావేశంలోనే అన్ని సమస్యలకు పరిష్కారం చేద్దామన్నారు. అటవీ శాఖ అనుమతులపై ప్రత్యేక దృష్టి పెట్టాలంటూ అధికారులకు సూచించారు. 2027 డిసెంబరు 9వ తేదీ లోపు.. ఎస్ఎల్‌బీసీని పూర్తి చేయాలని అధికారులకు లక్ష్యాన్ని సీఎం రేవంత్ రెడ్డి నిర్దేశించారు. ఎస్ఎల్‌బీసీ పనులకు గ్రీన్ ఛానల్‌లో నిధులు ఇవ్వడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా



ఉందన్నారు. సొరంగం పనుల కోసం కాంట్రాక్టు సంస్థ జేపి అసోసియేట్స్ అన్ని పరికరాలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. కాంట్రాక్టు సంస్థ ఒక్క రోజు పనులు ఆలస్యం చేసినా ఒప్పుకోనని సీఎం రేవంత్ రెడ్డి కరాఖండిగా చెప్పారు. సొరంగం తవ్వకంలో సింగరేణి నిపుణుల సేవలను వినియోగించుకోవాలని అధికారులకు సూచించారు. ఎస్ఎల్‌బీసీ పనులకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరగాలని ఆ శాఖ అధికారులను ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లో ఎస్ఎల్‌బీసీ పూర్తి కావాలని.. ఆ పనులు ఆగడానికి వీలు లేదని అధికారుకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# దామర చెరువును పరిశీలించిన హైడ్రా అధికారులు

- ఆక్రమణలు ఉంటే తొలగిస్తామని హామీ





**హైదరాబాద్ - నవభూమి ప్రతినిధి-** చెరువు అక్రమణపై పిర్యాదు మేరకు దామర చెరువును గురువారం హైడ్రా అధికారులు పరిశీలించారు.బొల్లారం మున్సిపల్ పరిధిలోని సర్వే నంబర్ 21లో ఉన్న దామర చెరువులో తేజ కన్స్ట్రక్షన్స్ మైత్రి హోమ్స్ పేరుతో చేసిన నిర్మాణాల్లో ఆక్రమణలు ఉన్నాయని ఠాగూర్ అనే వ్యక్తి వచ్చిన ఫిర్యాదు మేరకు హైడ్రా అధికారులు దామర చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా హైడ్రా ఇన్స్పెక్టర్ బాలగోపాల్ మాట్లాడుతూ బొల్లారంలోని దామర చెరువును ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ఫిర్యాదు రావడంతో చెరువు ప్రాంతంలో పూర్తిస్థాయి సర్వే చేయించి విచారణ చేపడతామని తెలిపారు.ఎలాంటి ప్రభుత్వ స్థలం ఉన్నా ఆ స్థలంలో చేపట్టిన నిర్మాణాలను తొలగిస్తామని చెప్పారు. పూర్తి స్థాయి పరిశీలనల అనంతరం చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. ఆయనతో పాటు హైడ్రా తహసీల్దార్ హరీ దీప్ కౌర్ సింగ్,హైడ్రా నీటిపారదలా అధికారిణి అర్చన, జిన్నారం తహశీల్దార్ దేవదాసు,తదితరులున్నారు.

# వినాయక నిమజ్జనానికి సర్వం సిద్ధం

**హైదరాబాద్ - నవభూమి ప్రతినిధి-** నగరంలో వినాయక నిమజ్జనానికి సర్వం సిద్ధం చేసినట్లు అధికారులు తెలిపారు. నగర వ్యాప్తంగా 303 కిలోమీటర్లు మేర గణేష్ శోభాయాత్రలు కొనసాగనున్నట్లు పేర్కొన్నారు. నిమజ్జనానికి సంబంధించి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. నగరంలో 13 కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్లు స్పష్టం చేశారు. 30 వేల మంది పోలీసులతో బందోబస్తు నిర్వహిస్తున్నట్లు వివరించారు. భద్రత, రవాణా కోసం 160 గణేష్ యాక్షన్ టీమ్స్ ఏర్పాటు చేయబడ్డాయని అధికారులు వెల్లడించారు. నిమజ్జనం కోసం 20 ప్రధాన చెరువులను, 72 కృత్రిమ కొలనులను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. 134 క్రేన్లు, 259 మొబైల్ క్రేన్లు నిమజ్జన స్థలాల్లో సిద్ధంగా ఉన్నాయని చెప్పుకొచ్చారు. ప్రజల రక్షణ కోసం హుస్సేన్ సాగర్‌లో 9 బోట్లు కూడా సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. 200 మంది గజ ఈతగాళ్లను చెరువులు, కొలనుల వద్ద ఉంచినట్లు వెల్లడించారు. శానిటేషన్ కోసం 14,486 మంది సిబ్బందిని తీసుకున్నామని అన్నారు. నిమజ్జన యాత్ర మార్గాల్లో 56,187 విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసినట్లు స్పష్టం చేశారు. ఈ నెల 6న 50 వేల విగ్రహాలు నిమజ్జనానికి తరలి వస్తాయని అధికారులు అంచనా వేస్తున్నారు. అయితే, ఖైరతాబాద్ వినాయక నిమజ్జనం 6వ తేదీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిమజ్జనం మధ్యాహ్నం 1:30 గంటలోపు పూర్తిచేయాలని టార్గెట్ పెట్టుకున్నట్లు వెల్లడించారు. రోడ్డు సేఫ్టీ డ్రైవ్.. నగరంలో వినాయక నిమజ్జనాల నేపథ్యంలో జీహెచ్ఎంసీ అధికారులు కూడా అలర్ట్ అయ్యారు. భారీ వర్షాలకు నగరంలోని పలుప్రాంతాల్లో రహదారులు గుంతలమయంగా మారిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో జీహెచ్ఎంసీ అధికారులు రోడ్డు సేఫ్టీ స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. డే అండ్ నైట్ రోడ్ల మరమ్మతు పనులు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే 11,442 గుంతలను పూడ్చి వేసినట్లు స్పష్టం చేశారు. రేపు(శుక్రవారం) అర్ధరాత్రి వరకు నగర వ్యాప్తంగా రోడ్ల మరమ్మతు పనులు పూర్తి చేయాలని సిబ్బందికి జీహెచ్ఎంసీ కమిషనర్ ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం.

# కామారెడ్డిలో సీఎం రేవంత్

హైదరాబాద్ నవభూమి ప్రతినిధి సెప్టెంబర్ 4 : కామారెడ్డి జిల్లాలో సంభవించిన వరద ప్రభావిత ప్రాంతాల పరిశీలన నిమిత్తం హెలికాప్టర్ ద్వారా ఎర్రపహాడ్‌లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ కు 12:59 ని. లకు చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రిఎనుముల రేవంత్ రెడ్డి. ఆయన వెంట మంత్రి సీతక్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, హెలిప్యాడ్ వద్ద ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికిన జిల్లా గౌరవ సలహాదారు షబ్బీర్ అలీ, జిల్లా ప్రత్యేక అధికారి రాజీవగాంధీ హన్మంతు, జిల్లా కలెక్టర్ అభిషేక్ సంఘ్వీ, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు

## అన్ని వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి: మల్కాజిగిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి గజ్జలకాంతం




హైదరాబాద్ నవభూమి ప్రతినిధి సెప్టెంబర్ 4 : మొదటిసారిగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తు అసెంబ్లీలో అన్ని రాజకీయ పార్టీలను ఒప్పించి ఏకగ్రీవ తీర్మానం చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి మల్కాజ్గిరి ప్రజలందరి తరపున తిరుమల తిరుపతి దేవస్థానం తెలంగాణ ప్రాంత స్థానిక కమిటీ సభ్యులు రమణారెడ్డి ఆధ్వర్యంలో కృతజ్ఞత సభను గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని అన్నపూర్ణ సొసైటీలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి గజ్జలకాంతంలు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తుందన్నారు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అన్ని పార్టీలను ఒప్పించి ఏకగ్రీవంగా రిజర్వేషన్లు కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్, టిపీసీసీ ప్రధాన కార్యదర్శి గజ్జెల కాంతం, నాయకులు లక్ష్మీ కాంత్ రెడ్డి, బి బ్లాక్ అద్యక్షుడు వెంకటేష్ యాదవ్, బి కే శ్రీనివాస్,చంద్ర శేఖర్,రమణ రెడ్డి, బి కే శ్రీనివాస్ గుండా నిరంజన్ వై నాలా ప్రవీణ్ యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు

## మై హెూమ్ భూజ గణేష్ లడ్డుకు రికార్డు ధర

### - 51.7 లక్షలకు దక్కించుకున్న కొండపల్లి గణేష్

శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, సెప్టెంబర్ 4: రాయదుర్గంలోని మై హెూమ్ భూజ గేటెడ్ కమ్యూనిటీలోని వినాయక మండపం వద్ద గురువారం గణేష్ లడ్డూ వేలం పాట హెూరా హెూరీగా సాగింది. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం లడ్డు వేలం పాట ప్రారంభించగా పలువురు పోటీ



పడ్డారు. ఖమ్మం జిల్లా ఇల్లందు గ్రామానికి చెందిన గణేష్ రియల్ ఎస్టేట్ సంస్థ అధినేత కొండపల్లి గణేష్ రికార్డు స్థాయిలో 51 లక్షల 7 వేల 777 రూపాయలకు దక్కించుకున్నాడు. గత ఏడాది రూ.29 లక్షలకు గణేష్ లడ్డును కైవసం చేసుకున్న కొండపల్లి గణేష్ ఈసారి మరింత భారీ మొత్తానికి దక్కించుకున్నాడు



# పోటా పోటీగా గణేష్ లడ్డు వేలం

- ఓల్డ్ హాఫీజ్ పేట్ లడ్డును రూ.93 వేలకు కైవసం చేసుకున్న కనకమామిడి సురేందర్ గౌడ్
- టీం త్రిశూల్ 2వ లడ్డును రూ.41 వేలకు దక్కించుకున్న బాలింగ్ నితేష్ గౌడ్





శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, సెప్టెంబర్ 4: వినాయక చవితి పండుగను పురస్కరించుకుని ప్రతిష్టించిన గణేష్ మండపాల వద్ద లడ్డూ వేలం పాటలు జోరుగా కొనసాగుతున్నాయి. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ఓల్డ్ హాఫీజ్ పేటలోని టీం త్రిశూల్ గణేష్ మండపం వద్ద గురువారం మామిడి రాజు గౌడ్ దంపతులచే అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం నిర్వహించిన లడ్డు వేలం పాటలో మొదటి లడ్డును రూ.93 వేలకు టీపీసీసీ లీగల్ సెల్ కన్వీనర్ కనకమామిడి సురేందర్ గౌడ్ మూడోసారి చేజిక్కించుకుని హ్యాట్రిక్ కొట్టాడు. రెండవ లడ్డును రూ.41 వేలకు బాలింగ్ నితేష్ గౌడ్ దక్కించు కున్నాడు. తమ కుటుంబ సభ్యులతో కలిసి గణేష్ లడ్డును ఊరేగింపుగా తమ తమ స్వగృహాలకు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా వేలం పాటలో గణేష్ లడ్డును దక్కించుకున్న వారికి గ్రామస్తులు శుభాకాంక్షలు తెలిపారు. తదానంతరం భక్తుల కోలాహలం మధ్య భారీ ఊరేగింపుతో గణనాథుడిని నిమజ్జనం చేశారు. ఈ పూజా కార్యక్రమంలో నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్, కనకమామిడి వెంకటేష్ గౌడ్, అరవింద్ గౌడ్, వివిధ పార్టీల నాయకులు, టీం త్రిశూల్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# 11నుంచి రాజస్థాన్‌లోని జోధ్‌పూర్‌లో ఐఎఫ్‌డబ్ల్యూజే జాతీయ సమావేశాలు

- దేశవ్యాప్తంగా 500 మంది ప్రతినిధులకు ఆహ్వానం

హైదరాబాద్ నవభూమి ప్రతినిధి సెప్టెంబర్ 04: జర్నలిస్టుల ఉద్యమంలో 75 ఏళ్ళ చరిత్ర కలిగిన ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) జాతీయ సమావేశాలు ఈనెల 11,12,13 తేదీలలో రాజస్థాన్ లోని జోధ్ పూర్ లో జరుగుతాయని ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం, నేషనల్ వర్కింగ్ కమిటీ సభ్యులు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య తెలిపారు. సూర్య నగరంగా ప్రసిద్ధిగాంచిన జోధ్ పూర్ నగరంలో తొలిసారిగా జరుగుతున్న ఈ మూడు రోజుల జాతీయ సమావేశాలకు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు చెందిన 500 మంది ప్రతినిధులు హాజరవుతారని వారు గురువారం మీడియాకు వెల్లడించారు. జోధ్ పూర్ లోని మహేశ్వరి భవన్(ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ అధ్యక్షుడు దివంగత డాక్టర్ కె.విక్రమ్ రావు స్మారక హాల్) లో 11వ తేదీన రాజస్థాన్ కళా బృందాల సాంస్కృతిక ప్రదర్శనల స్వాగతంతో ఈ సమావేశాలు ప్రారంభమవుతాయని అన్నారు. ప్రారంభ సమావేశాల్లో పలువురు కేంద్ర,రాష్ట్ర మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశాల్లో భాగంగా "డిజిటల్ యుగంలో జర్నలిజం-మారుతున్న పరిస్థితులు-సవాళ్ళు"అన్న అంశంతో పాటు, "బ్లాక్ మెయిలింగ్-ఎల్లో జర్నలిజం -తీవ్రమైన ఆందోళన","జర్నలిస్టుల రక్షణ-మీడియా యాజమాన్యాలు, ప్రభుత్వాల పాత్ర", "జర్నలిస్టుల విశ్వసనీయత-పత్రికల సామాజిక బాధ్యత" తదితర అంశాలపై ప్రముఖ సీనియర్ పాత్రికేయులు



ప్రసంగిస్తారని వారు వివరించారు. రెండో రోజు మూడో రోజు జరిగే ప్రతినిధుల సమావేశాల్లో దేశం నలుమూలల నుంచి వచ్చే ఐఎఫ్ డబ్ల్యూజే ఆఫీస్ బేరర్లు, కార్యవర్గ, వర్కింగ్ కమిటీ సభ్యులు, జాతీయ కౌన్సిల్ సభ్యులు హాజరవుతారని,ఆయా రాష్ట్రాల జర్నలిస్టుల సమస్యలపై నివేదికలు సమర్పిస్తారని చెప్పారు. జర్నలిస్టుల సంక్షేమం, సమస్యల పై సమావేశాల్లో చర్చించడం జరుగుతుందని, ముఖ్యంగా జర్నలిస్టుల రక్షణ చట్టం, సీనియర్ జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ స్కీం, జర్నలిస్టుల వేజ్ బోర్డు, రద్దయిన రైల్వే రాయితీ పాసుల సమస్య తదితర అంశాల పై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తారని తెలిపారు. ఈ జాతీయ %ట%సమావేశాలకు తెలంగాణ రాష్ట్రం నుంచి దాదాపు 25 మంది ప్రతినిధులు ఈనెల 9న బయలుదేరి వెళు తున్నట్లు వారు తెలిపారు.

# వినాయక ఉత్సవాల్లో ఎమ్మెల్యే కృష్ణారావు, ఎర్రబెల్లి సతీష్‌రావులు

కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 4: గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ 124వ డివిజన్‌లోని పలు వినాయక మండపాలను కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు సందర్శించారు. వీరిద్దరూ తొలుత వి.పి నగర్‌లోని జూపల్లి జనార్ధన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయక మండపంలో ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎన్టీఆర్ నగర్‌లోని ఆదర్శ్ ఆధ్వర్యంలో, దత్తాత్రేయ కాలనీలోని నాగ దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో, మహావీర్ నగర్‌లోని హరీష్ ఆధ్వర్యంలో, గణేష్ నగర్‌లోని లక్ష్మి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపాలను సందర్శించి, విఘ్నేశ్వరుడికి పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు అన్నదాన కార్యక్రమాల్లో కూడా పాల్గొన్నారు. ఈ



కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పెట్టుబడులకు ప్రత్యేక ఆర్థిక సహాయం





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి సెప్టెంబర్ 4 :** తెలంగాణలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రోగ్రామ్ , దాని అనుబంధ పెట్టుబడులకు ప్రత్యేక ఆర్థిక సహాయం.. అందజేయాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరారు. అలాగే ఎఫ్ఆర్‌బీఎం నిధుల విషయంలో మినహాయింపు కోరారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రోగ్రామ్ గురించి కేంద్రమంత్రికి వివరించారు. దీనికి సంబంధించిన ముఖ్యమైన అంశాలు ఇలా ఉన్నాయి.

1.తెలంగాణ రాష్ట్రంలో విద్యా నాణ్యత, పిల్లల పోషకాహారం అనే రెండు సవాళ్లను పరిష్కరించడానికి ప్రవేశపెట్టిందే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ అని ఈ ప్రోగ్రాంను పరిశీలించి.. మద్దతు ఇవ్వాలని కేంద్రమంత్రిని కోరారు.

2. తెలంగాణ జనాభాలో ఎక్కువ మంది సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన సమూహాలకు చెందినవారున్నారు. డేటా ప్రకారం.. 56.33 శాతం మంది వెనుకబడిన తరగతుల నుంచి, 17.43 శాతం మంది షెడ్యూల్డ్ కులాల నుంచి, 10.45 శాతం మంది షెడ్యూల్డ్ తెగల నుంచి ఉన్నారు. భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో తెలంగాణ ఒకటయినప్పటికీ విద్యా, పోషకాహార రంగాలలో ఫలితాలు తక్కువగా ఉన్నాయని ఈ అసమానతలు తరతరాలుగా పేదరికాన్ని రూపుమాపనివ్వడంలేదని ఉప ముఖ్యమంత్రి చెప్పారు.

3. చాలా ఏళ్లుగా ప్రభుత్వాలు , ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ విద్యార్థుల కోసం పెద్ద సంఖ్యలో రెసిడెన్షియల్ పాఠశాలలను మంజూరు చేశాయి. కానీ ఈ సంస్థలు చాలా వరకు అద్దె ప్రాంగణాల్లో లేదా చిన్న భవనాల్లో నడుస్తున్నాయి. సమగ్ర మౌలిక సదుపాయాలు, విద్యా వనరులు లేకుండా పనిచేస్తున్నాయని.. భట్టి కేంద్రమంత్రికి తెలియజేశారు.

4. ఈ అంతరాలను పరిష్కరించడానికే.. తెలంగాణ ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ విధానాన్ని రూపొందించింది. దీంట్లో భాగంగా.. 105 అత్యాధునిక, సాంకేతికత-ఆధారిత రెసిడెన్షియల్ క్యాంపస్‌లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఒక్కో స్కూల్‌లో 5నుంచి12 తరగతుల వరకు దాదాపు 2,560 మంది విద్యార్థులకు సేవలు అందించనున్నారు. ఈ పాఠశాలలు 2.7 లక్షల మంది విద్యార్థులకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరుస్తాయి. అదే సమయంలో దాదాపు 5,250 పొరుగు ప్రభుత్వ పాఠశాలలకు మద్దతు ఇచ్చే కేంద్రాలుగా పనిచేస్తాయి. తద్వారా దాదాపు 4 లక్షల మంది విద్యార్థులకు పరోక్ష ప్రయోజనాలను అందిస్తాయని.. భట్టి విక్రమార్క వివరించారు.

5.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ మోడల్ కేవలం కొత్త భవనాల గురించి కాదు.. ఇది బహుళ విభాగ అభ్యాసం, ఏ%×%- ఆధారిత తరగతి గదులు, , ప్రయోగశాలలు, బలమైన పోషకాహార సేవలు, క్రీడలు, కళలు, సురక్షితమైన సౌకర్యాలను అందివ్వనుంది. ప్రతి క్యాంపస్ సిబ్బంది నివాసాలు, ఆరోగ్య యూనిట్లు, కౌన్సెలింగ్ సేవలు, సౌర విద్యుత్తు, వాటర్ రీసైక్లింగ్, వ్యర్థాల నిర్వహణ వంటి వ్యవస్థలు ఈ స్కూళ్లలో ఉంటాయి. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ తెలంగాణలోని పేద పిల్లల కోసం ప్రపంచ స్థాయి అభ్యాస వాతావరణాన్ని సృష్టించడానికి ప్రయత్నిస్తుంది. భారతదేశ సమగ్ర, సమాన విద్యకు అనుగుణంగా ఉంటుందని.. కేంద్రమంత్రి నిర్మాలా సీతారామన్‌కు భట్టి విక్రమార్క వివరించారు.

6. ఈ సమగ్ర విద్యా విధానం కోసం అంచనా వేసిన ఆర్థిక వ్యయం రూ.30,000 కోట్లు. ఇందులో 105 క్యాంపస్‌ల నిర్మాణానికి రూ.21,000 కోట్లు, విద్యా రంగంలో అనుబంధ పెట్టుబడులకు రూ.9,000 కోట్లు అంచనా వేశాం. ఈ అనుబంధ పెట్టుబడులలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, సాంకేతిక, వృత్తి విద్యా సంస్థలను బలోపేతం చేయడం, తెలంగాణ విద్యా వ్యవస్థను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లడానికి డిజిటల్ మౌలిక సదుపాయాలు వంటి అంశాలు ఉన్నాయని మల్లు భట్టి విక్రమార్క చెప్పారు.

7. ఈ వనరులను సమీకరించడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణం, అనుబంధ పెట్టుబడుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రయోజన కార్పొరేషన్ ద్వారా రుణాలు సేకరించాలని ప్రతిపాదిస్తోంది. ఈ రుణాలను రాష్ట్ర ఎఫ్ఆర్‌బీఎం పరిమితుల నుంచి మినహాయించాలని.. భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు. ఎందుకంటే ఇది సాధారణ ఖర్చు వినియోగం కంటే మానవవనరుల అభివృద్ధిలో దీర్ఘకాలిక మూలధన పెట్టుబడి అని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు.

8. ఈ మినహాయింపు వెనుకబడిన వర్గాలకు నాణ్యత విద్య, పోషకాహారం అందించడానికి సహాయ పడుతోందని భావిస్తున్నాం. ఈ పెట్టుబడి పెట్టడం వలన ప్రారంభ వ్యయం కంటే.. అనేక రెట్లు ఎక్కువ సామాజిక, ఆర్థిక రాబడి లభిస్తుందన్నారు. పిల్లలు, యువతను అభ్యాసం, నైపుణ్యాలు, ఆరోగ్యంలో బలమైన పునాదులతో సన్నద్ధం చేయడం ద్వారా.. సామాజికంగా సమగ్రమైన పౌరుల తరాన్ని సృష్టిస్తుంది. ఇది భారతదేశ జనాభా డివిడెండ్‌కు నేరుగా దోహదపడుతుందన్నారు.

9. ఈ కార్యక్రమం పిల్లలు, యువతలో ఇప్పటివరకు చేసిన అతిపెద్ద పెట్టుబడిగా తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది. కేంద్రం మద్దతుతో ఈ పాఠశాలలు జాతీయ నమూనాగా మారుతాయని గట్టిగా విశ్వసిస్తున్నాము. ఎఫ్ఆర్‌బీఎం పరిమితుల నుంచి మిన హాయింపును ఇస్తే.. నిధుల సమీకరణకు మార్గం సగమం అవుతుంది. అలాగే కేంద్ర ప్రభుత్వ సహకారాన్ని కూడా అందించాలని కోరారు.

10.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల సంక్షేమం.. తెలంగాణ దీర్ఘకాలిక అభివృద్ధి కోసం ఈ అంశాలను పరిశీలించి సానుకూల నిర్ణయం తీసుకోవాలని.. కేంద్రమంత్రి నిర్మాలా సీతారామన్‌ను కోరారు. అంతేకాకుండా రాష్ట్రానికి సంబంధించిన ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా గత ప్రభుత్వం అధిక వడ్డీతో తీసుకున్న రుణాల పరిమితిని సడలించాలని లోన్ రిస్ట్రక్చరింగ్ చేయాలని, రాష్ట్రంలో విస్తరంగా పామాయిల్ సాగు ఎక్కువగా ఉన్నందునని పామ్ ఆయిల్‌పై విధించే సుంకం తగ్గించడం వలన రైతులు నష్టపోతున్నారని సుంకాన్ని పెంచాలని మంత్రులు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్ రావు, కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులు, ప్రాయోజిత పథకాల సమన్వయ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు.

## మల్కాజిగిరిలోని గణేష్ మండపాలను సందర్శించిన రాష్ట్ర బిజెపి చీఫ్ ఎన్ రామచంద్రరావు



**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి :** మల్కాజిగిరి ప్రాంతంలో వివిధ మండపాలను దర్శించి వినాయకుడి విగ్రహాల వద్ద రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు ఎన్ రామచంద్రా రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా బీజేవైఎం నాయకుడు జక్కుల కిరణ్ ముదిరాజ్ రామచంద్ర రావు ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రామచంద్ర రావు మాట్లాడుతూ గణేష్ నిమజ్జనోత్సవాన్ని ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసు యంత్రాంగం పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. రామచంద్రరావు పాల్గొన్న కార్యక్రమం లో పలువురు బిజెపి నాయకులు హాజరయ్యారు.

## వినాయక ఉత్సవాల్లో యుగంధర్ రెడ్డి ప్రత్యేక పూజలు



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 4:** గణేష్ చతుర్థి వేడుకల సందర్భంగా బాలానగర్ డివిజన్ (120) కళ్యాణ్ నగర్‌లో శివ పార్వతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాధిరెడ్డి యుగంధర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ డివిజన్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్, జనార్ధన్, నరేందర్, స్వాతి, మమత, త్రిలోచన్, ప్రమోద్, వికాస్, కుముద్, పవన్, మురళి, రాఖీ, సింహాద్రి, స్వదీప్ మోహన్ నాయుడు, శ్రీను, సాయి, మైనారిటీ నాయకుడు ముక్తార్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు



ఏపిఐఐసి కాలనీ బాలాజీ అపార్ట్మెంట్స్‌లో ఏర్పాటు చేసిన గణనాథుని దర్శించుకున్న కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి తదితరులు.
-నవభూమి/కుత్బుల్లాపూర్

## గణనాథులని దర్శించుకున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజ్

**కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 4:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని పలు అసోసియేషన్ సభ్యులు వారు ఏర్పాటు చేసిన గణనాథులను దర్శించుకున్న మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఈ సందర్భంగా వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ విగ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని వేడుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బౌరంపేట్ ప్యాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, షామీర్పేట్ హనుమంతరావు రావు, సీనియర్ నాయకులు జిన్నారం వెంకటేష్, క్యాసారం శ్రీశైలం యాదవ్, మల్లేష్, మరియు స్థానిక నాయకులు, అసోసియేషన్ సభ్యులు, యూత్ నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## మిలాద్-ఉన్-నబీ సందర్భంగా ముస్లిం సోదర, సోదరీ మణులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి సెప్టెంబర్ 4 :**. శాంతి, ప్రేమ, సహనం, త్యాగం, సేవ మార్గంలో జీవించాలనే అల్లాహ్ సందేశాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన మహమ్మద్ ప్రవక్త జన్మదినమైన మిలాద్ ఉన్ నబీ ముస్లింలకు అత్యంత పవిత్రమైన రోజు అని అన్నారు. మహమ్మద్ ప్రవక్త బోధనలు సకల మానవాళికి సదా ఆచరణీయమన్నారు.

## రూ.1,08000/- వేలకు గణేశ్ లడ్డును గెలుచుకున్న ఈగ రాజు ముదిరాజు



**దమ్మాయిగూడ, సెప్టెంబర్ 4,(నవభూమి న్యూస్):** దమ్మాయిగూడ మున్సిపల్ పరిధి రాజీవ్ గృహకల్ప కాలనీలో ఆర్ జీ కె కాలనీ శివాజీ వారి గణేశ్ మండపంలో గత తొమ్మిది రోజులు స్థానిక ప్రజలు భక్తి శ్రద్ధలతో గణనాధుడికి పూజలు నిర్వహించి చివరగా గురువారం గణేశుడి లడ్డు వేలం పాటలో ఆర్ జీ కె కాలనీ డెవలప్మెంట్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ, ఆర్ జీ కె కాలనీ ముదిరాజు సంఘం అధ్యక్షుడు ఈగ రాజు ముదిరాజు లడ్డు వేలంలో మొదటి లడ్డూను రూ. 1,08000/- వేలకు గణేశ్ లడ్డును గెలుచుకున్నారు. అనంతరం ఈగ రాజు ముదిరాజు మాట్లాడుతూ.. ఆర్ జీ కె కాలనీ లోనీ ప్రజలకు అన్నీ వేళలా గణేశ్ అనుగ్రంతో ప్రజలకు ఆశీసులు కల్పిస్తూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో విరాజిల్లాలని గణేశుడినీ వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మూడవ వార్డు కౌన్సిలర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ కొత్త హేమలత శ్రీనివాస్ గౌడ్, ఆర్ జీ కె కాలనీ లోని ప్రజలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుని మండపాల వద్ద ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు, కార్పొరేటర్ రావుల శేషగిరి

**కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 4'(నవభూమి ప్రతినిధి -** గాజులరామారం డివిజన్ పరిధిలో ఉషోదయ కాలనీ కమిటీ హాల్ లో వినాయక మండపాన్ని దర్శించుకుని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి నిజాంపేట్ మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు బిజెపి రాష్ట్ర నాయకులు దాసి నాగరాజు, జిల్లా అధికార ప్రతినిధి రచ్చ చక్రధర్ ,బాబు ఉషోదయ కాలనీ కమిటీ వాస్తవ్యులు తదితర నాయకులు పాల్గొన్నారు





## అనారోగ్యంతో చికిత్స పొందుతున్న జర్నలిస్టులకు టీడబ్ల్యూజేఎఫ్ నేతల పరామర్శ





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి సెప్టెంబర్ 4 :** అనారోగ్యంతో హైదరాబాద్ లో చికిత్స పొందుతున్న ఇద్దరు సీనియర్ జర్నలిస్టులను పలువురు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజే ఎఫ్) రాష్ట్ర నాయకులు పరామర్శించారు. గుండె సంబంధిత సమస్యతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న టీడబ్ల్యూజేఎఫ్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు మట్టూరి నాగేశ్వర రావును ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షులు, ఐఎఫ్ డబ్ల్యూజే కార్యదర్శి పులిపలుపుల ఆనందం బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా నాగేశ్వర రావు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సీనియర్ జర్నలిస్టు, టీడబ్ల్యూజే ఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు, గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ యర్రమిల్లి రామారావు ను వారు పరామర్శించారు. రామారావు ఎడమకాలు తుంటి విరగడంతో శస్త్రచికిత్స చేయించుకుని ప్రస్తుతం ఈసీఐఎల్ లోని ఆయన ఇంట్లో విశ్రాంతి తీసుకుంటు న్నారు. ఈ విషయం తెలుసుకున్న ఫెడరేషన్ నాయకులు మామిడి సోమయ్య, ఆనందం తో పాటు రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు జెమిని నాగరాజు, మేడ్చల్ జిల్లా కోశాధికారి బెలిదె అశోక్, నాయకులు గడ్డమీది అశోక్, కొండా సంజీవ్ కుమార్ తదితరులు రామారావు ఇంటికి వెళ్లి పరామర్శించారు.

## ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా తెలంగాణలో పంట, ఆస్తి, ప్రాణ నష్టం

- **కేంద్ర ప్రభుత్వం తక్షణమే సాయం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి బృందం కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు వినతి**
- **ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడి**



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి సెప్టెంబర్ 4 :** నేతృత్వంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏ.పీ. జితేందర్ రెడ్డి, ప్రభుత్వ ఉన్నతాధికారులు కలిసి గురువారం నాడు ఢిల్లీలో అమిత్ షా అధికారిక నివాసంలో కలసి పూర్తి వివరాలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. "2025 ఆగస్టు 25%-%28 మధ్య తెలంగాణ రాష్ట్రంలో భారీ వర్షాలు కురిశాయి. ముఖ్యంగా కామారెడ్డి, మెదక్, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో వరదలు సంభవించి భారీ విధ్వంసం సృష్టించాయి. ఈ జిల్లాల్లో మౌలిక సదుపాయాలకు తీవ్రమైన నష్టం వాటిల్లింది. రాష్ట్రంలో ఇప్పటివరకు నమోదైన వర్షపాతం సాధారణం కంటే 25 శాతం అధికంగా ఉంది. ఎనిమిది జిల్లాల్లో 65 నుంచి 95 శాతం అదనపు వర్షపాతం నమోదైంది. వర్షాలు కొనసాగుతూనే ఉండటంతో ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తులు, పంటలు, పశువులు, మానవ ప్రాణాలు నష్టపోయాయి" అని మంత్రులు వివరించారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం మొత్తం వనరులను సమీకరించి సహాయ చర్యలు చేపడుతుందని, ఏడు ఎన్డీఆర్ఎఫ్, 15 ఎస్డీఆర్ఎఫ్ బృందాలు, సుమారు 100 మంది సైనిక సిబ్బంది సహాయకార్యకలాపాలలో పాల్గొంటున్నారని తెలిపారు. క్షేత్రస్థాయిలో పర్యవేక్షణతో ప్రాణనష్టాన్ని సాధ్యమైనంతవరకు తగ్గించగలిగామని మంత్రులు పేర్కొన్నారు. అయితే, గత 72 గంటల్లో కురిసిన వర్షాల తీవ్రతతో రోడ్లు, రైల్వే ట్రాక్‌లు, కల్వర్టులు, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు వంటి మౌలిక సదుపాయాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, రాష్ట్రవ్యాప్తంగా సాధారణ జీవన విధానానికి అంతరాయం ఏర్పడిందని స్పష్టంచేశారు. ఈ పరిస్థితిని జాతీయ విపత్తుగా పరిగణించాలని కేంద్ర హోంమంత్రిని కోరారు. అదేవిధంగా, వరద ప్రభావిత ప్రాంతాలను స్వయంగా సందర్శించి నష్టాలను అంచనా వేయాలని, కేంద్ర ప్రభుత్వ బృందాన్ని తెలంగాణకు పంపాలని విజ్ఞప్తి చేశారు. ప్రాథమిక అంచనాల ప్రకారం ఇప్పటివరకు రాష్ట్రంలో 22 మరణాలు సంభవించాయని, పాడి పశువుల మరణాలు, గృహ నష్టాలు, పంట నష్టాల గణన కొనసాగుతోందని మంత్రుల బృందం వివరించింది. మౌలిక సదుపాయాల నష్టాలు (ప్రాథమిక అంచనాల ప్రకారం): 1. రోడ్లు (ఆర్-బీ) - 785.59 కోట్లు

2. ఇంధన శాఖ (విద్యుత్) - 40.73 కోట్లు.

3. పంట నష్టం - 236 కోట్లు

4. నీటిపారుదల - 655.70 కోట్లు

5. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి - 377.43 కోట్లు

6. వైద్య ఆరోగ్య శాఖ - 14.84 కోట్లు

7. పశుసంవర్ధక శాఖ - 10 కోట్లు

8. మున్సిపల్ పరిపాలన - 1025 కోట్లు

9. అత్యవసర మరమ్మతులకు తక్షణ నిధుల అవసరం - 1500 కోట్లు

10. ఇతర శాఖలు / ప్రభుత్వ ఆస్తులు - ?300 కోట్లు 11. గృహనిర్మాణ శాఖ - 25 కోట్లు 12. మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమం - ?23.43 కోట్లు.

మొత్తం (ప్రాథమిక అంచనాలు): ?5018.72 కోట్లు ల(గమనిక: ఇవి ప్రాథమిక అంచనాలు మాత్రమే. వరదలు పూర్తిగా తగ్గిన తరువాత, పూర్తి గణన పూర్తయితే నష్టం మరింత పెరిగే అవకాశం ఉంది.) మంత్రులు గుర్తు చేశారు: గత ఏడాది ఖమ్మం, పరిసర జిల్లాల్లో భారీ వర్షాల కారణంగా రూ. 11,713 కోట్ల సహాయం కోరినా, ఇప్పటివరకు నిధులు విడుదల కాలేదని. కేవలం సాధారణ నిధులే విడుదలయ్యాయని, దాంతో పునర్నిర్మాణంలో ఇబ్బందులు ఏర్పడ్డాయని వివరించారు.

అందువల్ల గతంలో కోరిన రూ. 11,713 కోట్లతో పాటు తాజా అంచనా రూ. 5,018 కోట్లు ం మొత్తం రూ. 16,732 కోట్లను కేంద్రం తక్షణమే విడుదల చేయాలని బృందం విజ్ఞప్తి చేసింది. ఈ విజ్ఞప్తికి కేంద్ర హోంమంత్రి శ్రీ అమిత్ షా సానుకూలంగా స్పందించారు. త్వరలో కేంద్ర ప్రభుత్వ అధికారుల బృందాన్ని తెలంగాణకు పంపి నష్టాలను అంచనా వేయిస్తామని హామీ ఇచ్చారని వారు తెలిపారు.

ఈ సమావేశంలో విపత్తు నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (రెవెన్యూ) అర్వింద్ కుమార్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, కేంద్ర ప్రాజెక్టుల సమన్వయ కార్యదర్శి డా. గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు.

# ఫిలింనగర్‌లో వినాయక మండప సందర్శించిన బండి రమేష్ దంపతులు





**కూకట్ పల్లి, నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 4 :** టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్ బుధవారం రాత్రి కుటుంబ సమేతంగా ఫిలింనగర్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని సందర్శించారు. మండప నిర్వాహకుల ఆహ్వానం మేరకు వచ్చిన రమేష్ దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు వారిని శాలువాతో సన్మానించి ఘనంగా ఆతిథ్యమిచ్చారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ.. గణేశ్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయని, గణనాథుడి కృపతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో సుభిక్షంగా వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు.

# గణపతి వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారులు సంపత్ మాధవరెడ్డి



**కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 4:(నవభూమి ప్రతినిధి)** హెచ్ ఎల్ ఏ రాఘవేంద్ర కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు కుంట సిద్ధిరాములు జనరల్ సెక్రెటరీ తోకల నాగేష్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ విఘ్నేశ్వర పూజా కార్యక్రమంలో అన్నదానం లో పాల్గొన్న ఉద్యమకారులు సంపత్ మాధవరెడ్డి గుమ్మడి మధుసూదన్ రాజ్ సుధాకర్ నరేందర్ రెడ్డి జ్ఞానేశ్వర్ బలరాం నాగేష్ గణేష్ వీరందరూ పాల్గొన్నారు

# గణనాథులని దర్శించుకున్న టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్

**కుత్బుల్లాపూర్ - 4:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం సూరారం డివిజన్ పరిధిలోని షాపూర్ నగర్ లోని గవర్నమెంట్ స్కూల్ వద్ద ఏర్పాటు చేసిన గణనాధుని దర్శించుకున్న సూరారం డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ విగ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని వేడుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన నిమజ్జన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కార్యదర్శి లక్ష్మణ్ హెచ్ ఎంపి వెంకన్న గారు సత్యనారాయణ , దొంతి రాకేష్ గౌడ్ ,కిరణ్ కుమార్ , డేవిడ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# ఎల్లమ్మ బండ వినాయక ఉత్సవాల్లో వి జగదీశ్వర్ గౌడ్

- స్థానికులతో కలిసి ప్రత్యేక పూజలు
- పట్వారి శశిధర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కూచిపూడి నృత్య ప్రదర్శనను వీక్షించిన జగదీశ్వర్ గౌడ్





**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 4:** గణేష్ చతుర్థి వేడుకల సందర్భంగా ఆల్విన్ కాలనీ 124వ డివిజన్‌లోని ఎల్లమ్మబండ రాజీవ్ గాంధీ నగర్‌లో శ్రీ సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమం, అన్నప్రసాద వితరణలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి వి.జగదీశ్వర్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరికాయ కొట్టారు. అనంతరం ఆల్విన్ కాలనీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్వారి శశిధర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కూచిపూడి నృత్య ప్రదర్శనను వీక్షించారు. శ్రీ మానస స్కూల్ ఆఫ్ డాన్స్ విద్యార్థులు మాస్టర్ తుమాటి ప్రణవి పర్యవేక్షణలో ప్రదర్శించిన నృత్యాలను జగదీశ్వర్ గౌడ్ అభినందించారు. ఇటువంటి అద్భుతమైన ప్రదర్శనను ఏర్పాటు చేసిన ప్రణవి, పట్వారి శశిధర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. నృత్యంలో పాల్గొన్న చిన్నారులకు మెమోంటోలు, సీనియర్ నాయకులకు శాలువాలు అందజేసి సత్కరించారు.

ఈ సందర్భంగా ఒడిశాలోని భువనేశ్వర్‌లో జరిగిన 'ఆల్ ఇండియా క్లాసికల్ డాన్స్' పోటీల్లో ద్వితీయ స్థానం సాధించిన ప్రతిక్షను జగదీశ్వర్ గౌడ్ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఆయన డివిజన్‌లోని శ్రీ బాల వినాయక ఆర్యన్స్ యూత్ అసోసియేషన్ మండపంతో పాటు గణేష్ నగర్, పీజేఆర్ నగర్, ఆల్విన్ కాలనీలలోని పలు వినాయక మండపాలను సందర్శించి అన్నప్రసాద వితరణలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, కమిటీ సభ్యులు, కాలనీవాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ర్యాంకులు సాధించిన విద్యార్థులకు

## బహుమతులు ప్రధానం చేసిన మాజీ డిసిసి అధ్యక్షులు. కె ఎం ప్రతాప్







**కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 4:(నవభూమి ప్రతినిధి)** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా, 127 రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని నందనగర్లో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో స్కూల్ మేనేజ్మెంట్ వారు నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కె.యం.ప్రతాప్ విచ్చేసి,కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో పదవ తరగతిలో మొదటి ర్యాంకు సాధించిన ఎస్ కావ్య కు 10,000 (572/600) రెండవ ర్యాంకు సాధించిన పి హరిచరణ్ కు 10,000 ల (560/600) నగదు పురస్కారాన్ని వారి తల్లిదండ్రుల సమక్షంలో అందజేశారు. ఉపాధ్యాయులకు బహుమతులను ఇచ్చి వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ, విద్యార్థులు పదవ తరగతిలో కష్టపడి చదివి మంచి ర్యాంకులను సాధించాలన్నారు, మంచిర్యాంకులను సాధించిన వారికి ఇంకా పెద్ద మొత్తంలో నగదు పురస్కారాన్ని అందజేస్తామన్నారు. విద్యార్థులు పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో అందరూ బి.ఎడ్., ఎంబీఏ, పిజి చదివిన ఉపాధ్యాయులు ఉన్నారు కాబట్టి, ఈసారి కూడా పోయినసారిలా పదవ తరగతి లో 100% ఉత్తీర్ణత వస్తుందని ఆశిస్తున్నానన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపల్ ప్రేమావతి,ఉపాధ్యాయులు, స్కూల్ మేనేజ్మెంట్ వారు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడు దైవంతో సమానం

- ఎంఈఓ సలాది రామారావు



**చింతకాని, నవభూమి, సెప్టెంబర్ 4:** ఉపాధ్యాయుడు దైవంతో సమానమని సమాజంలో ఉపాధ్యాయ వృత్తి బాధ్యతతో కూడుకున్నదని మండల విద్యాశాఖ అధికారి సలాది రామారావు అన్నారు. గురువారం మండల మండల విద్య వనరుల కేంద్రం ఆధ్వర్యంలో చింతకాని రైతు వేదిక నందు గురుపదోత్సవాన్ని మండల ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ రామారావు మాట్లాడుతూ పాఠశాలలు దేవాలయాలని ఉపాధ్యాయుడు దైవమని స్పష్టం చేశారు. విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయులపై ఆధారపడి ఉంటుందని పునరుద్ఘాటించారు. క్రమశిక్షణ, పట్టుదలతో విద్యార్థులు చదువుకోవాలని సూచించారు. నైతిక విలువలు, నైపుణ్యం ,విద్య పట్ల అవగాహన పెంపొందించడం ఉపాధ్యాయుల బాధ్యత అని సూచించారు. ఎక్కడ ఉపాధ్యాయులు గౌరవించబడతారో అక్కడ విద్యారంగం అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు. సర్వేపల్లి రాధాకృష్ణ సేవలను కొనియాడుతూ,సర్వేపల్లి రాధాకృష్ణన్ ను ఆదర్శంగా తీసుకొని ఉపాధ్యాయులు విద్యా బోధన గావించాలని సూచించారు. అనంతరం గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని మండల స్థాయిలో ఉత్తమ పనితీరు ప్రదర్శించిన ఉపాధ్యాయులను సన్మానించారు. ప్రధానోపాధ్యాయుల విభాగం నుండి జడ్పీహెచ్ఎస్ కొదమూరు ప్రధానోపాధ్యాయులు సిహెచ్ శ్రీనివాసరావు, పాఠశాల సహాయకుడు విభాగం నుండి జడ్పీహెచ్ఎస్ చింతకాని కొత్తూరు సీతారామరావు, పందిళ్ళపల్లి ప్రాథమిక పాఠశాల నుండి శ్రీమతి లక్ష్మి, సిహెచ్ వాసు శ్రీమతి వనజ, మౌనిక లను ఘనంగా సన్మానించారు.

# యువతకు వ్యాయామం తప్పని సరి: బాచ్‌పల్లి సిఐ సతీష్ కూమార్





**కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 4:(నవభూమి ప్రతినిధి)** బాచుపల్లిలోని హరితవనం కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఐరన్ బీస్ట్ వ్యాయామశాలను జిమ్మను బాచుపల్లి సీఐ సతీష్ కుమార్ ముఖ్య అతిథిగాహాజరైస్థానికమాజీకార్పొరేటర్విజయలక్ష్మిసుబ్బారావులతో కలిసి ప్రారంభించచారు. ఈ సందర్భంగా ఐరన్ బీస్ట్ జిమ్ నిర్వాహకుడు సంతోష్ కుమార్ ను అభినందించి భవిష్యత్తులో మరిన్ని బ్రాంచ్లు తెరవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రతి ఒక్కరు బిజీ లైఫ్ దిశగా సాగుతున్నారని ముఖ్యంగా యువత వ్యాయామంపై దృష్టి సారించి ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ శరీర దృఢత్వాన్ని స్థిరపరచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సురేష్, హర్ష, వివేక్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్‌ఓసి అందజేసిన ఎమ్మెల్యే జిఎంఆర్



**హైదరాబాద్ - నవభూమి ప్రతినిధి-** నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి వరప్రదాయనిగా నిలుస్తోందని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని పురాణా బస్తీ కాలనీకి చెందిన అహమ్మది కథాన్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్య చికిత్స కోసం స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ద్వారా ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నారు ఈ మేరకు ప్రభుత్వం మంజూరు చేసిన రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసిని గురువారం క్యాంపు కార్యాలయంలో అహమ్మది కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా అందజేశారు.

# బోసాని బాలరాజుకి అభినందనలు



**కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 4:(నవభూమి ప్రతినిధి)** మేడ్చల్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకి ఎంపికైన గాజులరామారం వల్లభాయ్ పటేల్ నగర్ ఆదర్శ విద్యా మందిరం ఎవిఎం హై స్కూల్ కరస్పాండెంట్ బోసాని బాలరాజుకి అభినందనలు తెలియజేశారు కాలనీవాసులు.

# గణేష్ నిమజ్జనంలో తండ్రి కొడుకులు చెరువులో మునిగి

## చనిపోయిన కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే వివేక్

- మృతిచెందిన కుటుంబ సభ్యులకు యాభై వేల ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే,
- మృతి చెందిన కుటుంబ సభ్యులను అన్ని విధాల ఆదుకుంటామని భరోసా





**కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 4:(నవభూమి ప్రతినిధి)** దుండిగల్ గ్రామంలో గణేష్ నిమజ్జన కార్యక్రమంలో దురదృష్టవశాత్తు తండ్రి-కొడుకులు చెరువులో మునిగి ప్రాణాలు కోల్పోయిన ఘటనపై ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ రోజు ఎమ్మెల్యే దుండిగల్ గ్రామానికి వెళ్లి మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ఈ కష్టసమయంలో వారికుటుంబానికి అన్నివిధాలా అండగా ఉంటామని భరోసాను ఇచ్చియాభైవేలరూపాయల ఆర్థిక సాయం అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "గణేష్ నిమజ్జన ఉత్సవం సందర్భంగా ఇలా తండ్రి-కొడుకులు ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమని, మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాను అన్నారు. గత ఆదివారం రాత్రి జరిగిన ఈ దుర్ఘటనలో దుండిగల్ గ్రామం, శ్రీనివాస కాలనీకి చెందిన డొక్కా శ్రీనివాస్, ఆయన కుమారుడు డొక్కా జాన్ వెస్లీ ఆటోతో చెరువులో పడిపోయి మృతిచెందారు. ఎమ్మెల్యేతో పాటు మాజీ కౌన్సిల్లోర్లు జక్కుల కృష్ణ యాదవ్, గోపాల్ రెడ్డి, జక్కుల శ్రీనివాస్ యాదవ్, ఆనంద్, పాక్స్ వైస్ చైర్మన్ నలుతురి కృష్ణ, శ్రీనివాస్ గౌడ్, జగన్ నాయక్, వీరాస్వామి, నర్సింగ్ గౌడ్, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కార్పొరేషన్ ఛైర్మెన్ మన్నే రాజు, శ్రీకాంత్, విష్ణు యాదవ్ మరియు కుటుంబ సభ్యులు వున్నారు.

# పవిత్ర ఉమ్రా యాత్రను విజయవంతంగా పూర్తి

- పవిత్ర ఉమ్రా యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకుని హైదరాబాద్‌కు తిరిగి వచ్చిన తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం. హుస్సేనీ (ముజీబ్)ని




**ఖైరతాబాద్ సెప్టెంబర్ 04 (నవభూమి ప్రతినిధి)** పవిత్ర ఉమ్రా యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకుని హైదరాబాద్‌కు తిరిగి వచ్చిన తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం. హుస్సేనీ (ముజీబ్)ని జిల్లా సంఘం ఘనంగా సన్మానించింది. హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు విక్రమ్ కుమార్, కార్యదర్శి కుర్రాడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. జిల్లా కార్యవర్గ సభ్యులు, ఇతర నాయకులు ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విక్రమ్ కుమార్ మాట్లాడుతూ, డాక్టర్ హుస్సేనీ పవిత్ర ఉమ్రా యాత్రలో ఉన్నప్పటికీ, సెప్టెంబర్ 1న నిర్వహించిన పెన్షన్ విద్రోహ దినోత్సవానికి విశేషంగా సహకరించారని కొనియాడారు. తెలంగాణ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి, హైదరాబాద్ జిల్లాకు ఆయన అందించిన సహకారం, ఆర్థిక సహాయానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా, ఈ కార్యక్రమానికి సహకరించాల్సిందిగా యూనిట్ అధ్యక్షులకు, కార్యదర్శులకు స్వయంగా ఫోన్ చేసి విజ్ఞప్తి చేశారని గుర్తు చేశారు. అనంతరం డాక్టర్ ముజీబ్ మాట్లాడుతూ, పవిత్ర కాబా ప్రార్థనా స్థలంలో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, వారి కార్యవర్గం, తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్, అలాగే తెలంగాణ ఉద్యోగులు, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా అల్లాహ్‌ను ప్రార్థించినట్లు తెలిపారు. ఇటీవల వరదల వల్ల దెబ్బతిన్న తెలంగాణ ప్రజలు త్వరగా కోలుకోవాలని, వారికి స్వాంతన కలగాలని కోరుకున్నానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో జిల్లా కోశాధికారి జే బాలరాజ్, అసోసియేట్ అధ్యక్షుడు కే ఆర్ రాజ్ కుమార్ కార్యవర్గం ముఖీమ్ ఖురేషి, వైదిక్ శస్త్ర, శ్రీధర్, నాలుగవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం మాజీ అధ్యక్షుడు గడ్డం జ్ఞానేశ్వర్ మరియు ముస్తఫా, వహీద్, సోఫియాన్,రాహుల్ తదితరులు పాల్గొన్నారు

# ఆదాబ్ హైదరాబాద్ విలేకరి యోహాన్‌కు ఘన నివాళి

- నివాళులు అర్పించిన కూకట్ పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, రాజకీయ పార్టీ ల నాయకులు



**కూకట్‌పల్లి,నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 4:** 'ఆదాబ్ హైదరాబాద్' పత్రికలో రిపోర్టర్‌గా పనిచేస్తున్న యోహాన్ బుధవారం గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. ఆయన మరణం కూకట్ పల్లి పత్రికా వర్గాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. విషయం తెలిసిన బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గాదె శివ చౌదరి, కూకట్ పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకన్న, సభ్యులు చింతల్‌లోని యోహాన్ నివాసానికి చేరుకుని మృతదేహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎర్ర యాకన్న మాట్లాడుతూ...యోహాన్ మరణం జర్నలిస్ట్ కుటుంబానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజ సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో, వార్తా రచనలో ఆయన చూపిన నిబద్ధత, అంకితభావం ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు. యోహాన్‌ను కోల్పోవడం పట్ల సహచరులు కన్నీరు మున్నీరయ్యారు. అనారోగ్య కారణాలతో మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలను తెలంగాణ ప్రభుత్వం ఆదుకోవాలని ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చింత నర్సింగ్ రావు, శ్యామ్ సుందర్, ఎస్. రవికుమార్, కొటేష, ఎర్ర వీరన్న తదితరులు పాల్గొన్నారు. యోహాన్ పార్థివదేహాన్ని నవభూమి తెలుగు దినపత్రి ఎడిటర్ అజీద్, ఆదాబ్ హైదరాబాద్ ఎడిటర్ సత్యం వీరమళ్ల సందర్శించి నివాళులర్పించారు.

## నాస్తికవాది యోహాన్‌కు నివాళులు: సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్



**కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 4:(నవభూమి ప్రతినిధి)** కుకట్పల్లి ఆదాబ్ హైదరాబాద్ విలేఖరి నాస్తిక్ యోహాన్ గురువారం అనారోగ్యంతో చనిపోవడం చాలా బాధాకరమని అలాంటి వ్యక్తి ఇంకొన్ని సంవత్సరాలు బతికి ప్రజల కొరకు పనిచేసిప్రజలనుచైతన్యవంతం చేసేశఆరని అన్నారు.వారు జీవితాంతం నాస్తికునిగా బతకడానికి,చివరికి కుటుంబం వద్దనుకున్నా తను నమ్మిన సిద్ధాంతం కోసం చివరి వరకు బతికాడని అన్నారు.వారికి శ్రద్ధాంజలి ఘటించిన వారిలో నాస్తిక సమాజం అధ్యక్షులు సారయ్య,విసికే అధికార ప్రతినిధి తెలంగాణ శ్యామ్,సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ నాయకులు స్పరటాకస్,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గణపతి నవరాత్రుల్లో పాల్గొన్న మాజీ డిప్యూటీ మేయర్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు



**కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 4:(నవభూమి ప్రతినిధి)** గణపతి నవరాత్రులను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ కోరారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో బాచుపల్లి డబల్ బెడ్ రూమ్ సభ్యులు వారు ఏర్పాటు చేసిన వినాయక మండపంలో నిర్వహించిన పూజ కార్యక్రమాల్లో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్,ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్ పెద్దిరెడ్డి సుజాత ప్రత్యేక పూజలతో పాటుగా అన్నప్రాసావితరణచేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంబశివా రెడ్డి, మేకల మధుసూదన్ , డబల్ బెడ్ రూమ్ కాలనీ వాసులు కే. ఝాన్సీ, బి. జయరాజు, రిసిస్, స్వామి, ముజాహీద్, సర్దార్, రవీందర్ బాబు, స్థానిక నాయకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు

## గణపతి మండపాల వద్ద అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న కొలకుల జైహింద్

**కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 4:(నవభూమి ప్రతినిధి)** జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలో సోమయ్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రుల సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది



## కొంపల్లి చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన శివాజీరాజు

- నిమర్జన సమయంలో జాగ్రత్తలు పాటించాలి
- బిజెపి అధ్యక్షులు పెద్దబుద్దుల సతీష్ సాగర్





**కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 4:(నవభూమి ప్రతినిధి)** హిందువులు అందరు ప్రతి సంవత్సరం ఘనంగా జరుపుకునే వినాయక నవరాత్రి ఉత్సవాలు. ఈరోజు నిమర్జన కార్యక్రమంలో తొమ్మిదవ రోజు గణపతి విగ్రహాలు ఎక్కువ సంఖ్యలో నిమర్జనం చేస్తారు. ఈ సందర్భంగా కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భాగ్యనగర్ గణేష్ ,ఉత్సవ సమితి కన్వీనర్ శివాజీ రాజు ఆధ్వర్యంలో కమిటి సభ్యులు కొంపల్లి చెరువు వద్ద ఏర్పాట్లనుపరిశీలించారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ సమితి కన్వీనర్ శివాజీ రాజు, కోకన్వీనర్ పెద్దబుద్దుల సతీష్ సాగర్ మాట్లాడుతూ చెరువు ప్రాంతంలో బాధ్యతలు నిర్వహిస్తున్న మున్సిపాలిటీ సిబ్బందికి సూచనలు ఇచ్చి, నిమర్జన సమయంలో జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ సమితి కోకన్వీనర్ మహేందర్ సాగర్, మధు మున్సిపాలిటీ సిబ్బంది అభిలాష్ తదితరులు పాల్గొన్నారు..

## భవన నిర్మాణ కార్మికుల ఎక్స్ గ్రేషియా రూ.10 లక్షలకు పెంపు:జేఎస్టీయూసీ విజయం

- జేఎస్టీయూసీ విజయోత్సవ ర్యాలీలో గోలుకొండ రత్నం



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి సెప్టెంబర్ 4-** భవన నిర్మాణ అసంఘటిత కార్మికులకు ప్రమాదంలో మరణిస్తే ఇచ్చే ఎక్స్ గ్రేషియాను 6 నుంచి రూ. 10 లక్షలకు, సహజ మరణాలకు 2 లక్షల రూపాయలకు పెంచుతూ లేబర్ కమిషన్ తీసుకున్న నిర్ణయం తమ అవిశ్రాంత పోరాటాల ఫలితం అని జై స్వరాజ్ ట్రేడ్ యూనియన్స్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు గోలుకొండ రత్నం వెల్లడించారు. లేబర్ కమిషన్ నిర్ణయం నేపథ్యంలో ఈ రోజు హైదరాబాద్లోని మౌలాలి హౌసింగ్ బోర్డు కాలనీ ఇందిరా నగర్ సెంటర్ లో వందలాది మంది భవన నిర్మాణ కార్మికుల సమక్షంలో జై స్వరాజ్ ట్రేడ్ యూనియన్స్ కౌన్సిల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఇంజ గణేష్ ఆధ్వర్యంలో జరిగిన విజయోత్సవ ర్యాలీలో రత్నం పాల్గొని ప్రసంగించారు. అలాగే ప్రతి భవన నిర్మాణ, అసంఘటిత కార్మికులకు నెలకు కనీసం పది రోజుల పని దినాలు కల్పించాలని, అందరికీ డబుల్ బెడ్రూం ఇండ్లు మంజూరు చేయాలనే డిమాండ్లపై పోరాడాలని జై స్వరాజ్ పార్టీ అధినేత కాసాని శ్రీనివాసరావు గౌడ ఆదేశాల మేరకు తాము చేస్తున్న పోరాటానికి రాష్ట్రంలోని కార్మికులు అందరూ కలిసి రావాలని ఆయన కోరారు. ఈ స్ఫూర్తితో జై స్వరాజ్ ట్రేడ్ యూనియన్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో మరిన్ని పోరాటాలకు రూపకల్పన చేయనున్నామని జేఎస్టీయూసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఇంజ గణేష్ పేర్కొన్నారు. కార్మికుల హక్కుల సాధన కోసం తాము అనేక రకాల పోరాటాలు చేస్తూనే వాటి అవగాహన కోసం జేఎస్టీయూసీ జెండా పండుగ కార్యక్రమాలు చేపట్టామని జై స్వరాజ్ ట్రేడ్ యూనియన్స్ కౌన్సిల్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు మంతపురం శ్రీను ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకుడు స్వామి దాసు, జేఎస్టీయూసీ రాష్ట్ర నాయకుడు జయరాజ్ తో పాటు అనేక మంది భవన నిర్మాణ, అసంఘటిత కార్మికులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సులు సమయం ప్రకారం నడిపించాలి

- ఎస్ఎఫ్ఐ - డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మేడ్చల్ బస్ డిపో ముందు ఆందోళన
- డిపోనుంచి బస్సులు బయటకు రాకుండా బైఠాయించిన సంఘాలతో పాటు విద్యార్థులు,







**మేడ్చల్-సెప్టెంబర్ 4 :(నవభూమి ప్రతినిధి )** ఆర్టీసీ బస్సులు సమయపాలన పాటించడంతో పాటు, సమయం ప్రకారం నడిపించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు మేడ్చల్ బస్ డిపో ముందు ఆందోళనకు దిగాయి.

ఈ నిరసనలో 500 మంది విద్యార్థులు పాల్గొని డిపో నుండి బస్సులు బయటకు వెళ్లకుండా అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి కార్తిక్ మాట్లాడుతూ మేడ్చల్ పరిసర ప్రాంతాలతో పాటు అనేక గ్రామాల నుండి విద్యార్థులు కళాశాలలకు రావడానికి బస్సుల ఆలస్యం కారణంగా ఉదయం తరగతులు మిస్ అవుతున్నారని ఆరోపించారు. ఇది వారి చదువుపై తీవ్రమైన ప్రభావం చూపుతోందని. అలాగే సాయంత్రం బస్సుల ఆలస్యంతో విద్యార్థులు రాత్రివేళ ఇళ్లకు చేరుకుంటున్నారని తెలిపారు. దీంతో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారని, విద్యార్థులు ఎదుర్కొంటున్న ఈ సమస్యలను బస్ డిపో మేనేజర్ తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అలాగే విద్యార్థుల బస్ పాస్ రుసుములు పేద, మధ్యతరగతి కుటుంబాలకు భారంఅవుతున్నాయని అందువల్ల వాటిని తగ్గించాలని కోరారు.విద్యార్థుల ఆందోళనను గమనించిన డిపో మేనేజర్ అక్కడికొచ్చి విద్యార్థులతో మాట్లాడారు. సమస్యలను నోటు చేసుకుని, 10 రోజుల్లోపే వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ నిరసనలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు భగత్, శ్యామ్, జిల్లా కమిటీ సభ్యులు కరుణాకర్ , ఆకాశ్, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి బాల కిరణ్ ఎస్ఎఫ్ఐ మండల కమిటీ సభ్యులు సుధీర్, రామ్, రాజు, నాగేష్ పాల్గొన్నారు.

## గణనాథులను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన రావుల శేషగిరి





**కుత్బుల్లాపూర్ -సెపెంబర్4: (నవభూమిప్రతినిధి)** నియోజకవర్గంలోని పరిధిలో గాజులరామారం డివిజన్ రావి నారాయణరెడ్డి నగర్, దేవేందర్ నగర్ పోచమ్మ బస్తి, లెనిన్ నగర్, మరియు సుభాష్ చంద్రబోస్ నగర్ పరిధిలో పలువినాయకమండపాలను దర్శించుకుని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు గాజుల రామారావు కార్పొరేటర్ రావుల శేషగిరి డివిజన్ అధ్యక్షులు సాయినేత తదితర నాయకులు

## వినాయక మండపాల్లో కాంగ్రెస్ నాయకుల ప్రత్యేక పూజలు



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 4:** గణేష్ చతుర్థి వేడుకల సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గంలోని వివిధ డివిజన్లలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను కాంగ్రెస్ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి గణనాథుని ఆశీస్సులు పొందారు. ఈ పూజా కార్యక్రమాల్లో కూకట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, గొట్టిముక్కల జశ్వంత్ రావు (దేశాల్), టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, బి బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, సాధు ప్రతాప్, కూకట్‌పల్లి ఏఎంసీ ఛైర్మన్ పుష్ప రెడ్డి, ఏఎంసీ వైస్ ఛైర్మన్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. వీరంతా నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న వినాయక మండపాలను సందర్శించి, ప్రజలతో కలిసి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ముస్లిం యువకులకు గణేశ ఉత్సవ కమిటీ సన్మానం

**టేకులపల్లి సెప్టెంబర్ 4 నవభూమి ప్రతినిధి :** మండల కేంద్రం టేకులపల్లి లోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం సమీపంలో బ్రహ్మంగారి వీధిలో బి.ఆర్.ఎం.జి.వి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మండపాన్ని ఏర్పాటు చేసి గణపతి నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. కాగా వీరికి ప్రారంభం నుండి ముస్లిం యువకులు కుల మతాలకు అతీతంగా అందరితో కలిసిమెలిసి ఉంటూ గణేష్ నవరాత్రి ఉత్సవ వేడుకల్లో షకిల్, సాదిక్, నజీర్, అస్లాంలు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఈ నేపథ్యంలో గణేష్ ఉత్సవ కమిటీ వారు ఈ ముగ్గురు ముస్లిం యువకులను శాలువాలతో సన్మానించి గౌరవించారు.

# తల్లితండ్రుల తర్వాత గురువులదే గొప్పస్థానం

### ■ ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ శివరాత్రి యాదగిరి





**కుత్బుల్లాపూర్- సెప్టెంబర్ 4:(నవభూమి ప్రతినిధి)** నేటి బాలలను రేపటి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే అత్యున్నతమైన స్థానం గురు స్థానమని, అలాంటి గురు స్థానంలో ఉన్నటువంటి గురువులు విలువలతో కూడిన విద్యను, సంస్కారంతో కూడిన చదువును అందించడానికి కృషి చేయాలని తల్లి తండ్రి తర్వాత గురువులకే గొప్ప స్థానం ఉందని ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి తెలిపారు. గురువారం గాజులరామారం లోని ఉషోదయ కాలనిలో గల ట్రస్మా కుత్బుల్లాపూర్ కార్యాలయంలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవానికి ముఖ్యఅతిథిగా ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ శివరాత్రి యాదగిరి, గౌరవ అతిథులుగా కుత్బుల్లాపూర్ మండల విద్యాధికారి జెమిని కుమారి , ట్రస్మా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కోశాధికారి పరశురాం పాల్గొని దాదాపు 112 పాఠశాలల ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా శివరాత్రి యాదగిరి మాట్లాడుతూ.. నేటి బాలలను రేపటి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే అత్యున్నతమైన స్థానం గురు స్థానం. అలాంటి గురు స్థానంలో ఉన్నటువంటి గురువులు విలువలతో కూడిన విద్యను, సంస్కారంతో కూడిన చదువును అందించడానికి కృషి చేయాలని తల్లి తండ్రి తర్వాత గురువులకే గొప్ప స్థానం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్మా కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షుడు కె శ్రీనివాస చారి, మండల ప్రధాన కార్యదర్శులు గుజ్జుల తిరుపతిరెడ్డి, కొండేటి నర్సిరెడ్డి ,కోశాధికారి కట్టే శ్రీకాంత్, గండిమైసమ్మ అధ్యక్షులు బి ప్రవీణ్ కుమార్ , ప్రధాన కార్యదర్శి అంబ దాస్, కోశాధికారి సంజయ్ మరియు బాచుపల్లి మండల అధ్యక్షులు ఆదినారాయణ రాష్ట్ర బాధ్యులు వనజ అశోక్, డేనియల్, బాలరాజు , రాజు ,ఈశ్వర్ రెడ్డి, జిల్లా బాధ్యులుషబానాఅఫ్రోజ్,ఉపాధ్యక్షులు ఛాయాదేవి, పవన్ కుమార్, మేరీ రేణుక, పర్వీన్ సుల్తానా, శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీలు సుబ్బారెడ్డి, బల్వంత్ కుమార్, అరుంధతి, శకుంతల, సాయికుమార్ రవి రాజు , కామేశ్వరి వివిధ పాఠశాల కరస్పాండెంట్లు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# జీఎస్టీలో భారీ తగ్గింపుల పట్ల హర్షం

### ■ బిజెపి రాష్ట్ర నేత పాతూరి సుధాకర్ రెడ్డి



**మేడ్చల్- సెప్టెంబర్ 4 :(నవభూమి ప్రతినిధి)** కేంద్ర ప్రభుత్వం వచ్చే దీపావళి సందర్భంగా దేశ ప్రజలకు అద్భుతమైన ఆశ్చర్యకరమైన జీఎస్టీ తగ్గింపులు మినాయింపులతో శుభవార్త చెప్పడంపై హర్షం వ్యక్తం చేస్తున్నట్లు బిజెపి రాష్ట్ర నేత పాతూరి సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. జీవితాల్లో కూడా ఎంతోకొంత ఆర్థిక ఊరట కలిగిస్తుందని ప్రధాని నరేంద్ర మోడీ కొద్ది రోజుల క్రితం ప్రకటించారని గుర్తు చేశారు . దాని అమలు దిశగా కేంద్ర ప్రభుత్వం అధికారికంగా దీపావళి సందర్భంగా జీఎస్టీ లో భారీగా తగ్గింపులను ప్రకటించిందని.కేంద్ర ప్రభుత్వం జిఎస్టి అమలు చేసిన ఏడు సంవత్సరాల క్రితం ఉన్న ఆదాయానికి ఇప్పటి ఆదాయానికి అనేక రేట్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలనుండిపన్నులువస్తున్నాయన్నారు. అందుకే ప్రధానమంత్రి మోడీ జీఎస్టీ లో ఆర్థిక సంస్కరణలతో పేద మధ్య తరగతి ప్రజల ఆహార పదార్థాలు, విద్యా వైద్య చాలా వస్తువుల పైన పూర్తిగా జిఎస్టి ను తొలగించారని తెలిపారు. పెట్రోల్ డీజిల్ పారిశ్రామిక రంగాల్లో మెకానిక్ ఎలక్ట్రికల్ స్కూటర్,కార్ బైక్ లు అన్ని రకాల వస్తువులపై భారీ జీఎస్టీ ని తగ్గించారని ఇది భారత దేశ ప్రతి పౌరుడు వినిమయ వస్తువులు ఎంతో కొంత చౌకగా లభిస్తాయని ఇది పేద మధ్యతరగతి ఖర్చుల్లో దాదాపు 10 నుండి 20 శాతం ఆదా అయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. దేశంలోని పారిశ్రామిక వాణిజ్య హోల్ సేల్ రిటైల్ హోటల్ అన్ని రకాల వ్యాపారులు తమ వ్యాపారాన్ని కచ్చితంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల చట్ట ప్రకారం పన్నులు కట్టాలని. ఇది 140 కోట్ల దేశ ప్రజల దేశ సంపద వినిమయ వస్తువులపై ప్రభుత్వానికి వచ్చే ఆదాయం వల్ల ప్రపంచంలోనే భారతదేశం అధిక ఆర్థిక లావాదేవులు కలిగిన దేశంగా మారుతుందన్నారు. అన్ని రకాల వ్యాపారాలు చేసేవాళ్లు నిజాయితీగా కచ్చితంగా ప్రతి వస్తువుపై జీఎస్టీ పన్నులు కట్టాలి. కట్టని వారిపై కఠిన చర్యలు ప్రభుత్వం తీసుకోవాలన్నారు.

## ఉపాధ్యాయవృత్తి ఎంతో గౌరవమైనది : సొంటిరెడ్డి పున్నారెడ్డి








**కుత్బుల్లాపూర్- సెప్టెంబర్ 4:(నవభూమి ప్రతినిధి)** గాజులరామారం డివిజన్, చిత్తారమ్మ దేవి నగర్ లో ఉన్న శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ నందు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమం లో శ్రీ ఎస్ పి ఆర్ సంస్థల ఫౌండర్ చైర్మన్ శ్రీ పున్నారెడ్డి మాట్లాడుతూ డాక్టర్ . సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భం గా ఉపాధ్యాయదినోత్సవం జరుపుకుంటామని చిన్నారులకు వివరించారు. డాక్టర్ సర్వేపల్లి మన దేశ రాష్ట్రపతి కావడానికి ముందు ఆయన ఉపాధ్యాయులుగా పనిచేశారని ఈ సందర్భం గా గుర్తు చేశారు. క్రమశిక్షణ లేని విద్యార్థులు దేశాభివృద్ధికి తీరని నష్టం అని స్పష్టం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుని తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే అని కాబట్టి వారిని ఎల్లప్పుడూ గౌరవించాలని సందేశం ఇచ్చారు.లి
ఈ కార్యక్రమం లో వైస్ చైర్మన్ శ్రీమతి చైతన్య పున్నారెడ్డి గారు, ఉపాధ్యాయులు మరియు చిన్నారులు పాల్గొన్నారు.

## అచటెస్ యూత్ అసోసియేషన్ వారి లడ్డు దక్కించుకున్న గడ్డం అనిష్ రెడ్డి, రూ.402,000 పలికిన లడ్డు





**కుత్బుల్లాపూర్ -సెపెంబర్4: (నవభూమిప్రతినిధి)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ టెంపుల్ బస్ స్టాప్ వద్ద అచటెస్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో కొలువుదీరిన గణనాథుడు తొమ్మిది రోజులు ప్రత్యేక పూజలు అందుకున్న అనంతరం, అచటెస్ యూత్ అసోసియేషన్ సభ్యులు గణపతి లడ్డు వేలం పాటలో స్థానికులు గడ్డం అనిష్ రెడ్డి రూ :4,02,000/-కు సంయుక్తంగా వేలంపాటలో లడ్డూను దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్, అచటెస్ యూత్ అసోసియేషన్ సభ్యులు, ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు

## టీపీసీసీ లేబర్ సెల్ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులుగా గంగిరెడ్డి అదిరెడ్డి నియామకం



**కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 4:(నవభూమి ప్రతినిధి)** హపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌కి, చైర్మన్ రాంబాగ్ ప్రకాశ్ గౌడ్‌కి ,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డికి టీపీసీసీ లేబర్ సెల్ రాష్ట్ర కార్యదర్శి శరగడం నర్సింగ రావుకి, టీపీసీసీ లేబర్ సెల్ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు గా గంగిరెడ్డి అది రెడ్డి ని నియమించిన సందర్భంగా వారికీ ధన్యవాదాలు తెలియజేస్తూ. ఈరోజు కుత్బుల్లాపూర్నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని మధ్యదాపూర్వకంగా కలవగా హన్మంతన్న శాల్వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, మైనారిటీ అధ్యక్షులు ఎండి అంజాద్, షకీల్ ఉద్దీన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్ రెడ్డి, సోము, విజయ్, హరీష్ పాల్గొన్నారు

## 50వ డివిజన్లో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ శరత్

**ఖమ్మం, నవభూమి సెప్టెంబర్ 4:** వినాయక నవరాత్రి ఉత్సవాల భాగంగా 51 డివిజన్లో ఏర్పాటుచేసిన గణేష్ మండపంలో గురువారం కార్పొరేటర్ రాపర్తి శరత్ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. బురహాన్ పురం ప్రాంతంలో లింగనబోయిన సతీష్ వారి మిత్ర బృందం ఏర్పాటు చేసిన శ్రీ సాయినాథ్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గత తొమ్మిది రోజులుగా విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు

- సాంస్కృతిక ప్రదర్శనలు చేసిన చిన్నారులను అభినందించిన ఎసిపి
- నిమజ్జనంలో నిబంధనలు పాటించాలి
- మేడ్చల్ ఏసీపీ శంకర్ రెడ్డి



**మేడ్చల్- సెప్టెంబర్ 4:(నవభూమి ప్రతినిధి)** వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన చిన్నారుల ఆధ్యాత్మిక సాంస్కృతి క ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి . ప్రదర్శనలు ఇచ్చిన విద్యార్థులను మేడ్చల్ ఏ సి పీ శంకర్ రెడ్డి ప్రశంసించారు. వినాయక ఉత్సవాల్లో భాగంగా రాఘవేంద్ర నగర్ కాలనీలో ప్రతిష్టించిన వినాయక మండపం వద్ద గురువారం 108 ప్రసాదాలను సమర్పించారు. కార్యక్రమంలో భాగంగా చిన్నారులతో సాంస్కృతిక ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిపి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలను సన్మార్గంలో నడిపించడానికిఆధ్యాత్మిక తోడ్పాటు అందిస్తుందన్నారు. చిన్నారులు అన్నమయ్య కీర్తనలు, భక్తిరస ప్రధాన పాటలకు నృత్య ప్రదర్శనలు ఇవ్వడం అభినందనీయం అన్నారు. ప్రజలు ఉత్సవాలను జరుపుకోవాలని, ప్రమాదాలకు దూరంగా ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. నిమజ్జనంలో నిబంధన పాటించి, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. అనంతరం సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చిన చిన్నారులను అభినందిస్తూ బహుమతులను ప్రధానం చేశారు.

## గణేశ్ నవరాత్రి వేడుకలు సాంప్రదాయాలకు ప్రతీక: ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే







**కుత్బుల్లాపూర్- సెప్టెంబర్ 4:(నవభూమి ప్రతినిధి)** శాసనసభ్యులు శ్రీ కె.పి. వివేకానంద్ శంభిపూర్ గ్రామంలో ఎమ్మెల్సీ శ్రీ శంబీపూర్ రాజు ఏర్పాటు చేసిన గణేశ మండపాన్ని సందర్శించి వినాయక స్వామి వారికి పూజలునిర్వహించారు. అనంతరం వినాయక నిమర్జనం కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఉట్టి మరియు ఊరేగింపులో పాల్గొని భక్తులలో అభిమానునలో ఉత్సాహం నింప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వినాయకుని ఆశీస్సులతో ప్రజలందరికీ ఆరోగ్యం, ఆనందం, శాంతి, శ్రేయస్సు కలగాలని కోరుకున్నారు. గణేశ నవరాత్రి వేడుకలు సాంప్రదాయాలకు ప్రతీకగా, సమాజంలో ఐక్యత, స్నేహభావాలను పెంపొందించే వేదికలని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో స్థానికప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గణేశ భక్తులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రు.3కోట్ల నిధులతో సుభాష్‌నగర్ పైపులైను రోడ్డు నుంచి లింకు రోడ్డు

- ఎమ్మెల్యే వివేక్ అధికారులతో కలిసి పరిశీలన





**కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 4:(నవభూమి ప్రతినిధి)** రూ 3 కోట్ల నిధులతో మంజూరైన సుభాష్ నగర్ పైప్ లైన్ రోడ్ నుండి సుచిత్ర వరకు లింక్ రోడ్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే బిఆర్ఎస్.ఎల్పి విప్ కె.పి. వివేకానంద్ ఈ రోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు కె.పి. వివేకానంద్ సుచిత్రా రోడ్ సుభాష్ నగర్ పైప్‌లైన్ రోడ్‌ను కలిపేలా మంజూరైన లింక్ రోడ్డును సంబంధిత . హెఆర్ డిసిఎల్ అధికారులు, స్థానిక నాయకులు ప్రజలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రహదారి పూర్తయిన తర్వాత రెండు ప్రధాన రహదారులపై ఉన్న ట్రాఫిక్ భారము తగ్గుతుంది. దీంతో ప్రజలకు ప్రయాణ సమయం ఆదా అవుతుంది అని తెలిపారు. నియోజకవర్గంలో రహదారి మౌలిక వసతులను మెరుగుపరచడం ద్వారా మెరుగైన కనెక్టివిటీ, సాఫీగా ట్రాఫిక్ ప్రవాహం ప్రజలకు సౌలభ్యం కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెఆర్ డిసిఎల్ అధికారులుఈఈమెహబూబ్ మియా, డిఈ అరవింద్, ఎఈ శ్రీలత, బిఆర్ఎస్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, సుధాకర్ గౌడ్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, నరేందర్ రెడ్డి, గుమ్మడి మధుసూదన్, కాలే నాగేష్, బలరాం, బాల మల్లేష్, విజయ హరీష్, కాలే గణేష్, మధు కృష్ణ లక్ష్మీ గంగా ఎంక్లేవ్ వాసులు రమణా రెడ్డి, భాస్కర్ రెడ్డి, సత్తి రెడ్డి, కౌశిక్, సాయికిరణ్ గౌడ్,లోటస్ హెూమ్స్, లోటస్ ఫార్చ్యూన్ అపార్ట్మెంట్ వాసులు సతీష్ చంద్ర, పురుషోత్తం చారి, సాయిప్రసాద్ రెడ్డి, శ్రీనివాస్, శ్రీధర్ వర్మ, వెంకట్ గౌడ్, ఆంజనేయులు, నారాయణ తదితరులు పాల్గొన్నారు

# ఆంజనేయ స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలి

## అనారోగ్యంతో మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి: ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్రం యాకన్న

### విలేఖరి యోహాన్ గుండె పోటుతో హఠాన్మరణం.. దు:ఖంలో పత్రికా విలేకరులు



కుత్బుల్లాపూర్- సెప్టెంబర్ 4 (నవభూమి ప్రతినిధి) ఆదాబ్ హైదరాబాద్' పత్రికలో రిపోర్టర్‌గా పనిచేస్తున్న యోహాన్ బుధవారం గుండెపోటుతో ఆకస్మికంగా మరణించారు. ఆయన మృతి కూకట్పల్లి పత్రికా వర్గాలలో తీవ్ర విషాదాన్ని నింపింది. విషయం తెలుసుకున్న బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గాదె శివ చౌదరి, కూకట్‌పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకన్న మరియు సభ్యులు చింతల్‌లోని ఆయన నివాసానికి చేరుకుని ఆయన మృతదేహానికి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎర్ర యాకయ్య మాట్లాడుతూ యోహాన్ మరణం ఉమ్మడి ప్రెస్ క్లబ్ కుటుంబానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలోని సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో, వార్తారచనలో యోహాన్ చూపిన నిబద్ధత, అంకితభావం ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని ఆయన కొనియాడారు. యోహాన్ ఇక లేరనే విషయాన్ని జీర్ణించుకో లేక పోతున్నామని సహచరులు కన్నీటి పర్యంత మయ్యారు. తెలంగాణ రాష్ట్రంలో అనారోగ్య కారణాలతో మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలను తెలంగాణ ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. యోహాన్ ఆత్మకు శాంతి చేకూరాలని ఉమ్మడి ప్రెస్ క్లబ్ సభ్యులు చింత నర్సింగ్ రావు, శ్యామ్ సుందర్, ఎస్. రవి కుమార్, కొటేష, ఎర్ర వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుని మండపాలు. వద్ద పూజలు - అన్నదానం కార్యక్రమం



కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 4:(నవభూమి ప్రతినిధి) కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని రాజీవ్ గృహకల్ప, రాజీవ్ గాంధీ నగర్, నిజాంపేట్ గ్రామపంచాయతీ వద్ద,ఇందిరమ్మ కాలనీ ఫేస్1, నిజాంపేట్ రోడ్ అంబేద్కర్ విగ్రహమునందు పలుచోట్ల వినాయకుని మండపాలు దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొని అనంతరం అన్నదాన కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## బేడ, బుడగ జంగాల కాలనీ వాసుల సమస్యలు పరిష్కరించాలి

గార్ల, నవభూమి, సెప్టెంబర్ 4: కుటుంబాల పోషణ కోసం వివిధ ప్రాంతాలలో సంచరిస్తూ జీవనం సాగిస్తున్న బేడ,బుడగ జంగాల కాలనీ వాసుల సమస్యలను పరిష్కరించాలని సిపిఎం మహబూబాబాద్ జిల్లా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గార్ల మండలం ముల్కనూరు లోని బుడగ జంగాల కాలనీ లో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దారు కార్యాలయం ఎదుట గురువారం ఆందోళన నిర్వహించారు.

- మాజీ జడ్ పి వైఎస్ ఛైర్మన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు బి ప్రభాకర్ రెడ్డి
- విఘ్నేశ్వరుని ఆశీస్సులు అందరిపై ఉండాలి







కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 4:(నవభూమిప్రతినిధి) ఆంజనేయస్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలనీ మాజీ జెడ్పీ వైస్ చైర్మన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బి ప్రభాకర్ రెడ్డి డిపోచంపల్లి పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో విగ్రహదాత రమేశ్ ఏర్పాటు చేసిన ఆంజనేయ స్వామి ప్రతిష్ఠ కార్యక్రమంలోబీ ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు అనంతరం ఆంజనేయ ఆశీస్సులు తీసుకున్నారు. ఆంజనేయ ఆశీస్సులు అందరిపై ఉండాలివేడుకున్నారు. విఘ్నేశ్వరుని ఆశీస్సులు అందరిపై ఉండాలనీ మాజీ జడ్ పి వైస్చైర్మన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బి ప్రభాకర్ రెడ్డి అన్నారు. గురువారం డిపోచంపల్లి పరిధిలోని 120కాలనీలోని డబుల్ బెడ్ ప్రాంగణంలో సురేష్ ఏర్పాటు చేసిన వినాయకుడిని జడ్ పి వైస్ చైర్మన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బి ప్రభాకర్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం ను ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో యాదగిరి, సదానందం, డా.మురళి, నాగమణి తదితరులు పాల్గొన్నారు. విఘ్నేశ్వరుని ఆశీస్సులు అందరిఆపై ఉండాలి విఘ్నేశ్వరుని ఆశీస్సులు అందరిపై ఉండాలనీ జడిపైస్ చైర్మన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బి ప్రభాకర్ రెడ్డి అన్నారు. గురువారం డిపోచంపల్లి పరిధిలోని 120కాలనీలోని డబుల్ బెడ్ ప్రాంగణంలో సురేష్ ఏర్పాటు చేసిన వినాయకుడిని జడ్ పి వైస్ చైర్మన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బి ప్రభాకర్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం ను ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో యాదగిరి, సదానందం, డా.మురళి,నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## స్వయం పాలన దినోత్సవం ఉపాధ్యాయ దినోత్సవం

# వైభవంగా నిర్వహించిన సామారిటన్ పబ్లిక్ స్కూల్స్

హైదరాబాద్, బోడుప్పల్ - సెప్టెంబర్ 4:(నవభూమి ప్రతినిధి) సామారిటన్ పబ్లిక్ స్కూల్స్ బ్రాంచ్‌లో స్వయం పాలన దినోత్సవం మరియు ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా, ఉత్సాహంగా నిర్వహించబడ్డాయి. విద్యార్థుల్లో నాయకత్వం, బాధ్యత, ఉపాధ్యాయుల పట్ల గౌరవం పెంపొందించడంతో పాటు బోధనా వృత్తి మహత్తును ప్రతిబింబించేలా ఈ వేడుకలు సాగాయి. ఈ ప్రత్యేక సందర్భంలో 10వ తరగతి విద్యార్థులు ప్రాక్సీ ఫెసిలిటేటర్స్‌గా వ్యవహరించి తరగతులను నడిపించారు. పాఠాలు సిద్ధం చేసి, సహవిద్యార్థులను సృజనాత్మక పద్ధతులతో బోధించారు. ఈ అనుభవం ద్వారా వారు గ్రహించినది ఏమిటంటే బోధన అనేది కేవలం జ్ఞానం అందించడమే కాదు, విద్యార్థుల స్థాయికి తగ్గట్టు వెళ్ళి, వారికి స్పష్టతనిచ్చే విధంగా భావనలను చెప్పడం, సహనం చూపడం ఎంత ముఖ్యమో. ఈ కార్యక్రమానికి చైర్మన్ శ్రీ లక్ష్మణ్ రెడ్డి , వైస్ చైర్మన్ ప్రఖ్యాత విద్యావేత్త, పర్యావరణవేత్త, ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ తెలంగాణ చీఫ్, జాతీయ సలహాదారు విద్యా రత్న లయన్ డా. కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి , డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ప్రిన్సిపాల్ దేవి వైస్ ప్రిన్సిపాల్ అంజలి ఇన్‌ఛార్జులు, హై స్కూల్ ప్రాథమిక విభాగ ఉపాధ్యాయులు, పరిపాలనా సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డా. కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ: “ఉపాధ్యాయ వృత్తి అత్యంత గౌరవనీయమైనది, పవిత్రమైనది. ఒక ఉపాధ్యాయుడు ఎల్లప్పుడూ విద్యార్థి స్థాయికి తగ్గట్టు వెళ్లి భావనలను స్పష్టంగా బోధించాలి. అలా చేస్తేనే విద్యార్థుల్లో చదవడం, రాయడం, మాట్లాడే ఆసక్తి పెరుగుతుంది. ఈ తరహా స్వయం పాలన కార్యక్రమాలు విద్యార్థులకు ఆత్మవిశ్వాసం, నాయకత్వం, బోధనా నైపుణ్యాలు నేర్పుతాయి. ఇవి భవిష్యత్తులో వారిని సమాజానికి మంచి పౌరులుగా తీర్చిదిద్దుతాయి” అన్నారు. కార్యక్రమంలో అన్ని ఉపాధ్యాయులను ప్రాక్సీ టీచర్స్ సహకారంతో సన్మానించడం జరిగింది. విద్యార్థులు, ఉపాధ్యాయుల కోసం సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసంగాలు, వినోదాత్మక ఆటలు నిర్వహించబడ్డాయి. స్కూల్ మేనేజ్‌మెంట్ ఉపాధ్యాయుల నిరంతర సేవను ప్రశంసిస్తూ, విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని, సృజనాత్మకతను అభినందించింది. ఈ స్వయం పాలన దినోత్సవం %ద% ఉపాధ్యాయ దినోత్సవం విద్యార్థులకు పాఠశాల నిర్వహణలో అనుభవం ఇవ్వడమే కాకుండా ఉపాధ్యాయుల పట్ల మరింత గౌరవాన్ని పెంపొందించింది. ఉపాధ్యాయులు-విద్యార్థుల మధ్య బంధాన్ని బలపరిచిన ఈ వేడుక చిరస్మరణీయంగా నిలిచింది.











# వరసిద్ధి వినాయక మండపం వద్ద ఏర్పాటు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 4:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బాచుపల్లి రాజీవ్ గాంధీనగర్ లోని లయన్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వరసిద్ధి వినాయక మండపం వద్ద మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ అన్నదాన కార్యక్రమంలో పాల్గొనిభక్తులకు వడ్డించారు.. అనంతరం విఘ్నేశ్వరుడికి నవరాత్రులు భక్తి, శ్రద్దాలతో పూజలు అందించి స్వామివారి ఆశీస్సులు పొందినరాని కొనియాడారు.. గణనాథుడి శోభయాత్ర కార్యక్రమంలో యువతి,యువకులు,భక్తులు,ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి, సన్నీ, విజయ్ కుమార్, యూత్ కాంగ్రెస్ మేడ్చల్ జిల్లా జనరల్ సెక్రెటరీ ఎర్రోళ్ల విష్ణు, ప్రవీణ్, కేశవ్, ఎర్రోళ్ల శివ, హరీష్, నాని, నాగేష్, గౌతం ప్రసాద్, వీరేశ్, కావలి సాయికిరణ్, దయానంద్ గార్లతో పాటు తదితరులు పాల్గొన్నారు..

# గణపతి నిమజ్జనానికి తరలివెళ్లిన కార్పొరేటర్లు,నాయకులు



**కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 4:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆధ్వర్యంలో తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణపతి నిమజ్జన కార్యక్రమానికి ఈరోజు జిహెచ్ఎంసి కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ , జగన్ , సురేష్ రెడ్డి తో పాటు డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ రుద్ర అశోక్ ,పోలే శ్రీకాంత్ విజయ్ రామ్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముకుంద రావు తాటి రవికుమార్ కిరణ్ కుమార్ లక్మణ్ శ్రీధర్ సత్తి రెడ్డి పాల్గొన్నారు.

# త్రివేణిలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**ఖమ్మం, నవభూమి సెప్టెంబర్ 4:** సెప్టెంబర్ 5 జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువారం ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో మాజీ భారత రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ప్రతి సంవత్సరం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్న సందర్భంగా త్రివేణి పాఠశాలలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు సన్మానములు నిర్వహించడం జరిగింది. విద్యార్థిని విద్యార్థులు వన్ డే టీచర్ లా యాక్ట్ చేసి తోటి విద్యార్థులకు క్లాసెస్ బోధించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి తమ సందేశంలో ఉపాధ్యాయుడు నిరంతరం వెలిగే కొవ్వొత్తి లాగా విద్యార్థుల జీవితాలలో వెలుగును నింపుతూ తాను కరిగిపోతున్నాడని ఉపాధ్యాయుల త్యాగం దేశ భవిష్యత్తు నిర్మాణమని అన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తమ ఉపాధ్యాయ బృందంలోని ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ ఉపాధ్యాయ వృత్తిని స్వీకరించి విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దుతున్న అందర్నీ త్యాగమూర్తులుగా కొనియాడారు

# లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్, బోడుప్పల్ బ్రాంచ్‌లో స్వయం పాలన దినోత్సవం, ఉపాధ్యాయ దినోత్సవం వైభవంగా నిర్వహణ

**హైదరాబాద్, బోడుప్పల్ - సెప్టెంబర్ 4:(నవభూమి ప్రతినిధి)** లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్, బోడుప్పల్ బ్రాంచ్‌లో స్వయం పాలన దినోత్సవం ఉపాధ్యాయ దినోత్సవం ఉత్సాహభరితంగా, ఘనంగా నిర్వహించబడ్డాయి. విద్యార్థులు ఒక రోజు పాటు ఉపాధ్యాయుల స్థానంలో నిలబడి తరగతులను నడిపించడం ద్వారా బోధనలోని సవాళ్లు, ఆనందాలను ప్రత్యక్షంగా అనుభవించే విలువైన అవకాశాన్ని పొందారు. ఈ ప్రత్యేక సందర్భంలో 10వ తరగతి విద్యార్థులు ప్రాక్సీ ఫెసిలిటేటర్స్‌గా వ్యవహరించి, పాఠాలు సిద్ధం చేసి, సహవిద్యార్థులను సృజనాత్మక పద్ధతులతో బోధించారు. ఈ అనుభవం ద్వారా బోధన అనేది కేవలం జ్ఞానం అందించడమే కాకుండా ప్రతి విద్యార్థి స్థాయిని అర్థం చేసుకొని, నైపుణ్యం మరియు స్పష్టతతో మార్గనిర్దేశనం చేయడం ఎంత ముఖ్యమో వారు గ్రహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి, ప్రఖ్యాత విద్యావేత్త, పర్యావరణవేత్త, ట్రస్మా జాతీయ సలహాదారు, విద్యా రత్న లయన్ డా. కోమటి రెడ్డి గోపాల్ రెడ్డిమాట్లాడుతూ "ఈ తరహా కార్యక్రమాలు రాబోయే తరం ఆత్మవిశ్వాసాన్ని పెంచి బోధనా నైపుణ్యాలను అభివృద్ధి చేస్తాయి. విద్యార్థులను ఉపాధ్యాయుల స్థానంలో ఉంచడం ద్వారా మనం భవిష్యత్తు విద్యావేత్తలను తయారు చేస్తున్నాం. మంచి ఉపాధ్యాయులు ఒక శక్తివంతమైన దేశానికి బలమైన పునాది. వారిని ప్రోత్సహించడం, గౌరవించడం మనందరి బాధ్యత" అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమానికి డైరెక్టర్ కోమటి రెడ్డి మంజుల రాణి , డైరెక్టర్ కోమటి రెడ్డి అభిషేక్ రెడ్డి , కో-ఏఓ స్వర్ణలత, ఇన్‌ఛార్జ్ మంజుల , శానుపాఠశాల ఉపాధ్యాయులు హాజరయ్యారు. గురువారం అన్ని ఉపాధ్యాయులను మేనేజ్‌మెంట్ విద్యార్థులు ఘనంగా సన్మానించారు.

కార్యక్రమంలో సాంస్కృతిక ప్రదర్శనలు, ప్రేరణాత్మక ప్రసంగాలు, వినోదాత్మక ఆటలు (మ్యూజికల్ చెయర్స్ తదితరాలు) నిర్వహించబడ్డాయి. ప్రాక్సీ టీచర్స్ మరియు ఉపాధ్యాయులకు బహుమతులు అందజేయబడ్డాయి. ఈ స్వయం పాలన దినోత్సవం ఉపాధ్యాయ దినోత్సవం విద్యార్థులకు పాఠశాల నిర్వహణలో అనుభవం ఇవ్వడమే కాకుండా ఉపాధ్యాయుల పట్ల మరింత గౌరవాన్ని పెంపొందించింది. ఉపాధ్యాయులువిద్యార్థుల బంధాన్ని బలపరిచిన ఈ వేడుక చిరస్మరణీయంగా నిలిచింది.
























